కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!

తెలుగు-వెలుగు

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

97050 43131 | 8096660656

సంపుటి :02, సంచిక : 360 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఏప్రిల్ 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

- గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

**న్యూఢిల్లీ,7(తెలుగు-వెలుగు):** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. వివరాలు 2లో

## ఫేక్ వీడియోలతో
# దుష్ప్రచారం

- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేష్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ



విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, వివరాలు 2లో

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై
# నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** కేంద్ర ప్రభు త్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి వివరాలు 2లో




## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా



## డెహ్రాడూన్‌లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం

- పాల్గొన్న కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డా.వీరేంద్ర కుమార్
- హాజరైన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క




**ఉత్తరాఖండ్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో సామాజిక రుగ్మతలను తొలగించడానికి దేశానికి దిక్సూచిగా కుల గణన చేశామని తెలిపారు. దీనిని బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో పారదర్శకంగా చేసిందని వెల్లడించారు. కుల గణన సర్వేలో తెలంగాణలో బీసీలు 56 శాతం ఉన్నారని వారికి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని తెలిపారు. బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి శాసన సభ, శాసన మండలిలో బిల్లు చట్టం చేసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని తెలంగాణ సామాజికంగా సమానత్వం సాధించాలంటే వివరాలు 2లో

## సింగపూర్‌తో కలిసి పనిచేస్తాం





## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్



**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుం డటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు వివరాలు 2లో

## విరాళాల స్వీకరణలో బీజేపీ టాప్

- ఆ ఒక్క పార్టీకే రూ.2,243 కోట్ల డొనేషన్లు.. రెండో స్థానంలో కాంగ్రెస్



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** ఆయా సంస్థలు, వ్యక్తుల నుంచి భారీ ఎత్తున విరాళాలు స్వీకరించిన జాతీయ రాజకీయ పార్టీగా బీజేపీ మరోసారి మొదటిస్థానంలో నిలిచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8,358 విరాళాల ద్వారా బీజేపీ రూ.2,243 కోట్లను పొందింది. ఈ విషయాన్ని సోమవారం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి అందించిన వివరాల ఆధారంగా ఏడీఆర్ ఈ సమాచారాన్ని సేకరించింది. రూ.20వేలను మించి అందే రాజకీయ విరాళాల వివరాలను ఆయా పార్టీలు ఎన్నికల సంఘానికి నివేదించాల్సి ఉంటుంది. ఈ మేరకు 2023-24 సంవత్సరంలో అన్ని జాతీయ రాజకీయ పార్టీలు 12,547 విరాళాల ద్వారా రూ.2,544.28 కోట్లు అందుకున్నాయి. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 199 శాతం అధికం. ఈ మొత్తం విరాళాలలో బీజేపీ ఒక్కటే 88 శాతం అందుకోగా, రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్‌కు 1,994 విరాళాల ద్వారా రూ.281.48 కోట్లు వచ్చాయి.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు

**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యూలేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్





**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):**కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

### - నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష

**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.



## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్థరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఓసి, బిపిసి మరియు ఒక్కఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

## ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా



**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):**హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## డెహ్రాడూన్‌లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంపుకు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రభుత్వం స్థాపించిందని విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడానికి తెలంగాణ ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. మొదటి ఏడాది 6 వేల కోట్లతో 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణలో వివిధ కార్పొరేషన్ ల ద్వారా చాలా అద్భుతమైన పథకాలు కొనసాగుతున్నాయని పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి కళ్యాణ లక్ష్మి, విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్, గీతా కార్మికుల రక్షణకు సేఫ్టీ కిట్స్, బీసీ స్టడీ సర్కిల్ ల ద్వారా నిరుద్యోగ విద్యార్థులకు గ్రూప్స్, బ్యాంక్, డీఎస్సీ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు. రైతులకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, పంట నష్టపరిహారం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, మహా లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడులకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ముఖ్యంగా తమది ప్రజా పాలన ప్రభుత్వంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అభివృద్ధిపై ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. తెలంగాణ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై వివిధ రాష్ట్రాల మంత్రులు అభినందించారు.

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)



విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్ 7(తెలుగు-వెలుగు):** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

## బీజేపీ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ నియామకం




**తెలుగు-వెలుగు ప్రతినిధి-చేర్యాల:** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ సౌడ రమేష్ గారి ఆదేశాల మేరకు ఈనెల ఏప్రిల్ 14 వ తేదీన జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కొమురవెల్లి మండలంలో ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించడానికి మండల కన్వీనర్ గా శ్రీమతి యన్ స్వప్న రెడ్డి మండల కో కన్వీనర్ గా కొంతం రాజు గార్లను మండల అధ్యక్షులు బూర్గోజు నాగరాజు నియమించడం జరిగింది

## బీజేపీ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ నియామకం




**తెలుగు-వెలుగు ప్రతినిధి-చేర్యాల:** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ సౌడ రమేష్ గారి ఆదేశాల మేరకు ఈనెల ఏప్రిల్ 14 వ తేదీన జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు చేర్యాల మున్సిపాలిటీ లో ఘనంగా నిర్వహించడానికి పట్టణ కన్వీనర్ గా శ్రీ కర్క తిరుపతి రెడ్డి ని, కో కన్వీనర్ గా కొట్టే చంద్రమౌళి గార్లను పట్టణ అధ్యక్షులు మన్నే సత్యవర్ధన్ నియమించడం జరిగింది

## కూకట్పల్లిలో బతుకమ్మ వేదిక షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం లో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక (షెడ్డు) ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొని శ్రీ దాసాంజనేయ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజేశ్వరరావునీ ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనలతో ఆశీర్వదించారు. కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ రావు,కురుమయ్యగారి కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య గారి నర్సింగ్ రావు,రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావులు పాల్గొన్నారు.



## ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి'ని సన్మానించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి




**పటాన్చెరువు:** నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు మరియు పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గారు మరియు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి ఘనంగా సన్మానించారు. చైర్మన్, డైరెక్టర్ల ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం తరఫున కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు పి.లక్ష్మా రెడ్డి గారు, మాజీ కోప్షన్ మెంబర్ మునీర్ గారు, స్థానిక నాయకులు మహేందర్ రెడ్డి గారు, సంపత్ రెడ్డి గారు, శ్రీధర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి గారు, వెంకటయ్య గారు, చక్రపాణి గారు, రాజ్ గోపాల్ గారు, మాజీ ఎంపీటీసీ రాజు గారు, పాండు గారు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ గారు, తాహీర్ గారు, యువజన నాయకులు అబ్దుల్ బషీర్ గారు, మధుకర్ రెడ్డి గారు, ఇమ్రాన్ గారు, సోహైల్ గారు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్



**తెలుగు వెలుగు ఏప్రిల్ 7:ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సోమవారం నగరంలోని ఆయన నివాసంలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతిభీమ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే తనకు సూచించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా దక్కుతుందని ఎమ్మెల్యే ఆమెకు హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్తను చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరినీ పార్టీలో కలుపుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, పార్టీ విజయడంకా మోగాలని ఎమ్మెల్యే కితాబు ఇచ్చారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూత అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన నలభై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బాధిత కుటుంబానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె ఆర్ కె రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాందేవ్రావు హాస్పటల్‌లో తల్లి పిల్లల వైద్య శిబిరం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యాకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులుఅనే నినాదంతో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు తల్లి పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. దీన్ని పురస్కరించుకొని రాందేవ్రావు హాస్పటల్ వారు సోమవారం తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచితంగా 1.గైనెకలజీ కన్సుల్టేషన్ 2.పెడియట్రిక్ కన్సల్టెషన్ 3.మామోగ్రఫీ ( రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్) 4. హెచ్ పి వి వాక్సినేషన్ ( ఫస్ట్ డోస్ మాత్రమే)5.జి ఆర్ బి ఎస్6.పాప్ స్మియర్‌పరీక్షలను నిర్వహించారు. ఈ క్యాంపు నందు 60 మంది చిన్న పిల్లలకు 40 మంది పెద్దలకు హెచ్పివి వాక్సిన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంద నీ తద్వారా ఆ కుటుంబం మరియు దేశం సుభిక్షం గా ఉంటుందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో పిల్లలు ఆరోగ్యం గా ఉండాలని ఉచిత హెచ్పివి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్ మరియు ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చని తెలిపారు.



## ఆల్విన్ కాలనీ సాయిబాబా ఆలయంలో లవకుశ నాటకం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శ్రీరామనవమి సందర్భంగా ఆల్విన్ కాలనీలోని ఈస్ట్ సాయి నగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో లవకుశ నాటకం ప్రదర్శించారు. సుమారుగా పిల్లలు పెద్దలు 50 మందితో లవకుశ నాటకాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయంత్రం ఏడు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు లవకుశ నాటకాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకించారు. లవకుశ నాటకంలో రాముడు సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, విభీషణుడు పాత్రధారులకు సురభి రమేష్ మెమొ%శీ%టోలు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఎన్.కపిల్ రాజు. సుధాకర్ రెడ్డి. ప్రకాష్. సత్య వర్ధన్ రావు. కుమార్. సుబ్బారెడ్డి. సుభాష్ రెడ్డి. నరేందర్ రెడ్డి. రమేష్. సతీష్. కాలనీవాసులు దేవస్థాన కమిటీ మెంబర్స్ కాలనీ ప్రజలు అంగరంగ వైభవంగా లవకుశ నాటకాన్ని తిలకించి ఆనందించారు. లవకుశ నాటకాన్ని అంతరించిపోతున్న కళాకారుల గుర్తించిన వ్యక్తి దర్శకత్వం వహించిన ఉమ్మడి భద్రాచారి మరియు కట్ట శ్రీనివాస్ రావు దీనికి సహకారం సురభి రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ విధానాలు నచ్చడం వల్ల బిఆర్ఎస్‌లో చేరికలు...

- ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుగారి క్యాంపు కార్యాలయంలో బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి సంబంధించి కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ మధు, బాలరాజు, కురుమయ్య సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బి ఆర్ఎస్ నాయకుడు గిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల్లో ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇందిరానగర్ కాలనీ ఒకప్పుడు ఎలా ఉండిందో ఇప్పుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని దీనంతటికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి అని అన్నారు. రోడ్లు, డ్రైనేజ్ విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు నేడు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఆయన ఆధ్వర్యంలోనే కాలనీ ని అభివృద్ధి చేశారని, అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆదుకున్నారని నేడు జరుగుతున్న కాంగ్రెస్ పరిపాలన తీరు చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే అభివృద్ధికి పట్టం కట్టాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

## కూకట్పల్లి శ్రీ దాసాంజనేయ స్వామి షెడ్డు ప్రారంభోత్సవం...

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం ముందు భాగమున రేకుల షెడ్డు ను కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన పారిశ్రామికవేత్త కురుమయ్యగారి కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య గారి నర్సింగ్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఇతర గ్రామ పెద్దలు, మాజీ దేవస్థాన చైర్మన్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో వృద్ధురాలి అదృశ్యం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇంటి నుండి బయటకు వెళ్లిన వృద్ధురాలు కనిపించకుండా పోయిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని దీనబంధు కాలనీకి చెందిన ఘట్టమ్మ (71) ఈనెల 4 వ తేదీన తేదీన ఇంటి నుండి కెపిహెచ్బి కాలనీకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్ళింది. తిరిగి ఇంతకు రాకపోవడంతో ఘట్టమ్మ ఆచూకీ కోసం బంధువుల ఇళ్లలో తెలిసిన ఇళ్లలో వెతికారు. దీంతో గట్టమ్మ ఆచూకీ తెలియకపోవడంతో ఆమె కొడుకులు రాజయ్య, లింగం లు సోమవారం జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండల వైయస్సార్సీపి కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) నాయనమ్మ సత్తి సూరయమ్మ(90) ఆదివారం రాత్రి మృతి చెందారు. సోమవారం రాంబాబు,కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముందుగా సూరయ్యమ్మ చిత్రపటా నికి పూలు సమర్పించి మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు నివాళులర్పించారు.








పటాన్చెరు నియోజకవర్గంలో ఆత్మ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా TGIIC నిర్మల జగ్గారెడ్డి గారు పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దంపతుల సమక్షంలో సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ రాముల వారి రథోత్సవంలో యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.





శ్రీ రామ నవమి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ రామాలయం నుండి జలగరి ఎట్టయ్య గారి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ రాముల వారి రథోత్సవ కార్యక్రమంలో యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ గారు పాల్గొని స్వామి వారి రథాన్ని దర్శించుకున్నారు. ఈ రథోత్సవం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని తీయడంతో పటాన్‌చెరు పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. స్వామి వారి దివ్య దర్శనం భక్తుల మనసులకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మికానందాన్ని కలిగించింది.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం





**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని అనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అనపర్తి మండలం పొలమూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.రూ.40 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.మండలంలోని కుతుకులూరులో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం కుతుకులూరులో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న పది సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నల్లమిల్లి స్వగ్రామం రామవరం లో రూ. 35 లక్షల వ్యయంతో చేపట్టే ఏడు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి చిన రామ్మూర్తి రెడ్డి,తేనెల శ్రీను, చింతా సురేష్ రెడ్డి, సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, ఇంకా పలువురు ఎంపిటిసిలు, ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలభద్రపురంను క్యాన్సర్ కబలించిందేమోనని రాష్ట్రవ్యాప్త చర్చ: మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** గ్రాసిమ్ ఇండస్ట్రీ యజమాన్యాన్ని భయభ్రాంతులకు గురి చేసి ముడుపులు పొందడమే ధ్యేయంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ సమావేశంలో లేవనెత్తిన క్యాన్సర్ అంశం బలభద్రపురానికి శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. సోమవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ అసెంబ్లీలో ఈ ఎమ్మెల్యే క్యాన్సర్ అంశం ప్రస్తావించడం దానిపై మీడియా అత్యుత్సాహంగా అ అంశానికి టీవీ చానల్స్, పత్రికల్లో ప్రధాన అధిక ప్రచారం చేయడంతో బలభద్రపురం ను క్యాన్సర్ భూతం కబలిచిందేమో అని రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగిందని అన్నారు. గ్రామంలో జరిగిన సర్వేలో జాతీయ సగటు క్యాన్సర్ శాతం కన్నా తక్కువ కేసులు నమోదయ్యాయని సాక్షాత్తు బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో అధికారులు పేర్కొన్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. డైవర్షన్ రాజకీయాలకు అలవాటు పడ్డ ఎమ్మెల్యే ఇంకా తన స్వతంత్ర సర్వే ఏదేదో అని సర్వే విషయాన్ని డైవర్షన్ చేయాలని చూస్తున్నారని ఏది ఏమైనా అధికారుల సర్వే తో నిజం బయటపడిందని ఇండస్ట్రీ ఏర్పాటు సమయంలో జరిగిన విషయాలన్నీ ప్రజలకు తెలుసని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి వివరించారు. 2019వ సంవత్సర ప్రథమార్థంలో అప్పటి,ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగానే కేపిఆర్ సంస్థ నుండి గ్రాసిమ్ సంస్థకు భూ బదలాయింపు చేశారని చెప్పారు. ఇప్పటికైనా మించి పోయింది లేదని గ్రాసిమ్ ఇండస్ట్రీ వలన ప్రజలకు ఏదైనా ఇబ్బంది కలిగితే ఇప్పటికే అధికారంలో ఉన్న మీ ప్రభుత్వం ఇండస్ట్రీపై తగిన చర్యలు తీసుకోవచ్చని అంతేగాని అవగాహన లేకుండా అసెంబ్లీలో విషయం ప్రస్తావించి బలభద్రపురం పరిసర ప్రాంతాలకు మాయని మచ్చని తీసుకొచ్చారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.

## బెల్లి కృష్ణన్నను కలిసిన ప్రజాపార్టీ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్

**హైదరాబాద్, ఏప్రిల్ 07 :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు బెల్లి కృష్ణన్నని ప్రజాపార్టీ అధ్యక్షులు దాసరి అజయ్ కుమార్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వాలు గుర్తించ లేదన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి అక్కున చేర్చుకోవాలని అన్నారు. తెలంగాణ గానకోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న తెలంగాణ మలిదశ ఉద్యమ నేత బెల్లి కృష్ణన్నను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుని ఆ కుటుంబాన్ని అక్కున చేర్చుకోవాలని అన్నారు. బెల్లి కృష్ణన్నని పరామర్శించిన వారిలో కడారి కాశీం యాదవ్, మల్లేష్, యాదవ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## వెంకటాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**అలంపూర్/అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి స్థాపించడం జరిగింది.గతంలో మూడు పార్లమెంటు స్థానాల నుంచి 330 స్థానాలకు వచ్చిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ నేడు దేశంలో సొంతంగా 16 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఒక భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కుతుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ గద్వాల్ ఎమ్మెల్యే శివారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు మరియు సిద్ధాంతాలకు నిలయమైన పార్టీ ఏదంటే భారతీయ జనతా పార్టీ అని శివారెడ్డి మాట్లాడడం జరిగింది. నేడు దేశంలో ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు మంచి పాలన అందిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు,వెంకటాపురం మహేష్ వీరయ్య,ఆచారి బెల్లం నరసింహులు,భీముడు శివరాముడు,శేఖర్,మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద దళితుని దహన సంస్కారాలు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**భూపాలపల్లి ఏప్రిల్ 7:** భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మెండే లచ్చయ్య, కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు చనిపోవడం జరిగింది కనీసం వారికి ఉండడానికి ఇల్లు లేదు తినడానికి తిండి లేదు పూరి గుడిసె పై కవర్లు కప్పుకొని ఉంటున్నారు. లచ్చయ్య చనిపోవడంతో వారి కుటుంబం దగ్గర అంతక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేకపోవడంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి ఏడుస్తూ వారి పరిస్థితి చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి టీం సభ్యులతో కలసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి నేను ఉన్నాననే భరోసా కల్పించి మెండే లచ్చయ్య అంతక్రియలు తన సొంత ఖర్చులతో జరిపించడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని వారి కూతురి చదువు విషయంలో గానీ భవిష్యత్తులో పెళ్లి విషయంలో గానీ అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ కార్యక్రమంలో ఆ ఊరిలోని పెద్దలు పాల్గొని అయిలి మారుతీని అభినందించారు.

## వ్యాయామంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

- టీడీపీ సీనియర్ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మిన్



**హైదరాబాద్, ఏప్రిల్ 07:** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక చేయడం వల్ల తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని టీడీపీ సీనియర్ నాయకురాలు, సోషల్ యాక్టివిస్ట్ తయిబా తస్మిన్ అన్నారు. పాతబస్తీ అలియాబాద్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా ఆరోగ్య వ్యాధులపై నిర్విరామంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ వైద్య సేవలందిస్తున్న కటికం రోజాను సేవా పురస్కారంతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, ఫూల్ బాగ్ చెమన్ ప్లేగ్రౌండ్ సీనియర్ సిటిజెన్లు కే.హనుమంత్ రెడ్డి నరేందర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు బివై.శ్రీకాంత్, జి.నవీన్ కుమార్, కిరణ్ చారి, ఆంజనేయులు చారి, ఆసుపత్రికి సిబ్బంది సత్య, రాణి, ఎం.నిర్మల రాణి, డి.వనిత, ఎ.గాయత్రి, సుమలత వంశీకృష్ణ, కే.నర్సింగరావు శాలువా పూల మాలతో రోజాను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని




**వరంగల్, ఏప్రిల్ 07 :** ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా 'దమ్ముమీదే, స్టార్ మీరే' అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన(టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్మును సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయని అన్నారు. ఈ భాగస్వామ్యంతో బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం'తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం,
08 ఏప్రిల్ 2025



# ' ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం'

**చందానగర్:** ఈరోజు ఉదయము తారానగర్ వీకర్ సెక్షన్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు విద్యార్థులకు చందానగర్ లో గల స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు, బ్రష్ లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ " పిల్లలు ఎక్కువగా దంతక్షయం, దంతాల కోత, చిగుళ్ళ ఇన్ ఫెక్షన్, సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన, అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన, దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలి " అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 1949 ఏప్రిల్ 7వ తారీఖునుండి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచం ఎదుర్కొంటున్న



ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టడం, చేపట్టవలసిన నివారణా చర్యలపై ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు ఒక ప్రత్యేక నినాదంతో ఈ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం ' ఆరోగ్యకరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్తు' . ఈ థీముయొక్క ప్రధాన ఉద్దేశ్యం తల్లులు మరియు నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టడం. మాతా, శిశువుల సంరక్షణ, సంక్షేమముయొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడమే" అని అన్నారు. " ప్రపంచ ఆరోగ్య సంస్థ మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, విధాన నిబద్ధత, ఆరోగ్య కార్యకలాపాలపై పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేయడం, ఆరోగ్య కార్యకర్తల సాధికారత, యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ద్వారా అందరికి ఆర్థిక, ఆరోగ్య సేవలు పొందే అవకాశం కల్పించే వ్యూహంగా లక్ష్యాలు ఏర్పరచుకొని పనిచేస్తుంది" అని అన్నారు. " పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల వలన మారిన జీవనశైలితో మానవులు అనేక వ్యాధుల బారిన పడి ఆర్థిక మరియు ప్రాణ నష్టములు కూడా జరుగుతూ ఉన్నాయి. ఆరోగ్యమే మహా భాగ్యము కావున మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతునిగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలిగే అవకాశం ఉంటుంది కాబట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నిత్య వ్యాయామం, ధ్యానం చేయడంతో పాటు తాజా ఆకుకూరలు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ లాంటి బలవర్థకమైన మరియు అధికంగా పీచు పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండటంతో పాటు ఎక్కువగా నూనె వాడకాన్ని తగ్గించి, జంక్ ఫుడ్లను తినడం మానివేసి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి " అని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో–ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవికాలంలో ప్రజలు




అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉ.10 నుండి సా.4 గం.ల నాలుగు వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరించారు. అదే విధంగా వేసవి కాలంలో చేయకూడదని పనులు కూడా పూర్తిగా తెలుసుకోవాలని అందులో ముఖ్యంగా నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్న సమయంలో చిన్నపిల్లలు ఆటలు ఆడుకోరాదని, మాంసాహారాన్ని, మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవకూడదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకోకూడదని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# ప్రగతి పనులను వేగవంతం చేయండి

- **నగరపాలక అధికారుల సమీక్ష మంత్రి టీ.జీ. భరత్**
- **రహదారుల పనుల్లో జాప్యం చేయొద్దు**
- **పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**
- **తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి**

**కర్నూలు ప్రతినిధి :** నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీ.జీ. భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అన్ని విభాగాల అధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించి రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌వీహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండోవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ, రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్మాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రివేళల్లో కాకుండా, సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని



సూచించారు. దోమల సమస్య పరిష్కరించాలని, కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, 107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

# శ్రీశైలంలో భక్తుల రద్దీ



**శ్రీశైలం ప్రతినిధి:** ద్వాదశ జోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహా క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. వేకువజాము నుంచే భక్తులు కల్యాణ కట్టలో స్వామివారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి, అమ్మవార్ల దర్శనార్థం భక్తులు ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి,అమ్మవార్ల క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు దేవస్థానం అధికారులు నిరంతరం తాగునీరు,అల్పాహారం అందించారు.

# దాహార్తిని తీర్చే చలివేంద్రాలు




**ఆళ్ళగడ్డ ప్రతినిధి :** చలివేంద్రాలు వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తాయని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసిల్దార్ సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం పాఠశాలలకు ఎంతో ఉపయోగమన్నారు. దాహంతో ఉన్నవారికి చలివేంద్ర వద్ద హారతిని తీరుస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం చలివేంద్రాలు ఏర్పాటు చేసిన సర్వేయర్ రవిప్రకాష్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి తహసిల్దార్ కార్యాలయం కోసం వచ్చే రైతులకు ప్రజలకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజల అవసరాలు నిమిత్తం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిటి బ్రహ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ రాముడు ,జూనియర్ అసిస్టెంట్ స్వప్న, వీఆర్వోలు గోవింద రెడ్డి, రామకృష్ణ, సంజీవరాయుడు, పరమేశ్వరరెడ్డి, హసన్, వెంకటరమణ, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రానికి చెందిన కుర్వ మద్దెమ్మకి సీఎంఆర్ఎఫ్ ద్వారా,28.500/రూపాయల చెక్కులను అందించడం జరిగినది. జోగుళాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల కేంద్రానికి చెందిన ఉప్పరి శ్రీను కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 19,000/ రూపాయల చెక్కులను అందించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన విశ్వనాథ్ కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 36,500/రూపాయల చెక్కులను అందించడం జరిగినది ఎమ్మెల్యేతో,పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## భారత రత్న డాక్టర్ . బి.ఆర్. అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ





**మరిపెడ :-ఏప్రిల్ 7:** ఈరోజు తానంచెర్ల గ్రామంలో డాక్టర్ .బీ.ఆర్ . అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసిన వరంగల్ మాజి పార్లమెంట్ సభ్యులు , డోర్నకల్ మాజి శాసన సభ్యులు శ్రీ రామసహాయం సురేందర్ రెడ్డి ఇట్టి విగ్రహాన్ని కీర్తి శేషులు రామసహాయం రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామసహాయం సత్యనారాయణరెడ్డి , తేరా ప్రభాకరరెడ్డి ముప్పిడి శశిధర్ రెడ్డి ఏర్పాటు చేశారు. కోలాటాలు నృత్యాలతొ యువ కుల జై భీం నినాదాలతో అట్టహాసంగా జరిగింది. తేరా ప్రభా కర్ రెడ్డి రామసహాయం ఆనంద్ రెడ్డి అజిత్రెడ్డి ప్రీతమ్ రెడ్డి చం దన్ రెడ్డి సీత వెంకన్న సీత వీరబద్రం సీత అంజి,పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన శంకర్ నాయక్‌కు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శ..!

**మహబూబాబాద్:- ఏప్రిల్ 7:** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ పరామర్శించారు. హనుమకొండలో ఉన్న శంకర్ నాయక్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అక్కడే రోహిణి హాస్పిటల్ లో వైద్య చికిత్స తీసుకుంటున్నారు, ఆయనను పరామర్శించిన సత్యవతి రాథోడ్ శంకర్ నాయక్ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. చికిత్స పొందిన తర్వాత తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని సత్యవతి రాథోడ్ కు శంకర్ నాయక్ చెప్పారు. తగినంత విశ్రాంతి తీసుకుని మళ్లీ కార్యక్షేత్రంలోకి రావాలని శంకర్ ను సత్యవతి రాథోడ్ కోరారు డాక్టర్ సీత మహాలక్ష్మి, మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ మండల బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ వైస్ ప్రెసిడెంట్ గంధము ఉప్పలయ్య,మహబూబాబాద్ నియోజకవర్గ తాజా మాజీ సర్పంచులు బొబ్బ వెంకటరెడ్డి (మాదాపురం), హరి నీలవేణి నాయక్ (బలరాం తండా), రామచంద్రనాయక్,కిషన్ నాయక్ (శితుల తండా), పంజాల సాయిలు (జంగిల్ గొండ) తదితరులు మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ ను పరామర్శించారు .



మంగళవారం, 08 ఏప్రిల్ 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం



# వరంగల్ పశ్చిమ అన్ని రంగాల్లో అభివృద్ధి..

- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఏప్రిల్ 7 :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని కొత్తూర్ బ్రిడ్జి వద్ద చాపల మార్కెట్ వద్ద సుమారు రూ. 25 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ తానాజీ స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ తో కలిసి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం అని అన్నారు. డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, సురేష్ బాబు, ముప్పిడి శ్రవణ్, రాజేశ్వరి, అనిత, గుత్తికొండ సురేందర్, శ్రీకాంత్, స్వప్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ, ఏప్రిల్ 7 :** మావోయిస్టులు అజ్ఞాత వీడి జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితం గడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. గత ఫిబ్రవరి 21వ తారీఖున వరంగల్ పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యురాలు వంజం కేశే అలియాస్ జెన్నీకి ఆమె పై ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల రివార్డు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన మహిళా మావోయిస్టుకి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అడవి బాట పట్టిన మావోయిస్టులు హింసను వదిలి జనం మధ్యలోకి రావాలని, లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందుకొని మీ కుటుంబాలతో ప్రశాంతంగా కొనసాగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, తిరుమల్, కాజిపేట్ ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి: ఆకుల రాజేందర్

**హనుమకొండ, ఏప్రిల్ 7:** హనుమకొండ జిల్లా టిఎన్జిఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఐఏఎస్ ను కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్ లో కలిసి పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఒక ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయాలని చూడడం సరి కాదని పేర్కొన్నారు. ఎనిమిది నెలల క్రితమే సాధారణ బదిలీల్లో భాగంగా పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయడం జరిగిందని తిరిగి మరల బదిలీలు చేయడం వల్ల కార్యదర్శులు అనేక ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. పాలకవర్గం ముగిసి ఏడాది గడిచిన పంచాయతీ ఎన్నికలు కాకపోవడంతో చాలాచోట్ల గ్రామాల అభివృద్ధి పనులకు ఆయా గ్రామాల కార్యదర్శులు పెద్ద మొత్తంలో సొంత డబ్బులు ఖర్చు పెట్టడం జరిగిందని వారు వేరే ప్రాంతానికి వెళ్తే వారు ఖర్చుపెట్టిన సొమ్ము వారికి అందడం కష్టమవుతుందని అన్నారు. అట్టి డబ్బును వెంటనే ప్రభుత్వం నుంచి ఇప్పించవలసిందిగా కలెక్టర్ని కోరడం జరిగింది.పంచాయతీ కార్యదర్శుల బదిలీలను టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొంటూ ఇట్టి విషయాన్ని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చూస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించినారని,కార్య దర్శుల యొక్క విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పతకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూస్తు.. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్,పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యదర్శి ఇంజపల్లి నరేష్, మరియు వారి కార్యవర్గం, పంచాయతీ కార్యదర్శులు ఎం డి రఫీ, వెంకన్న, సురేష్, కృష్ణంరాజు, సౌజన్య, అంజలి, వెంకటేశం, ఉమకేశ్వర్, యాదగిరి, ప్రవల్లిక, లావణ్య ,యాక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి, సుధాకర్



**పరకాల, ఏప్రిల్ 7:** ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమే నని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారీ, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని చెప్పారు.ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం

- లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవి
- లయన్స్ క్లబ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- భవిష్యత్‌లో లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నావంతు సహకారం అందిస్తా
- లయన్స్ క్లబ్ అభివృద్ధికి ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తా...



**హనుమకొండ, ఏప్రిల్ 7 :** సమాజ సేవ, నాయకత్వం, సంక్షేమ కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ అంకితమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజా చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం అన్నారు. లయన్స్ క్లబ్ వారి సేవలు నిస్వార్థమైనవని పేర్కొన్నారు. 1996 నుండి లయన్ క్లబ్ పైన తనకు అవగహన ఉందని ఎంపీ తెలిపారు.లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు విస్తృత చేయాలనే సదుద్దేశంతో పెద్ద వంగరలో భూమి పూజ చేసుకోవడం హర్షినియమన్నారు. లయన్స్ క్లబ్ కొరకు వరంగల్ లేదా తొర్రూర్ కి వెళ్ళడం సాధ్యం కాని వారికి ఇప్పుడు పెద్ద వంగరలోనే లైయన్స్ క్లబ్ అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు అందించడం హర్షినీయం అన్నారు. ప్రస్తుత కాలంలో విద్య, వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని ఎంపీ పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. తన ఎంపీ నిధుల నుండి లైన్స్ క్లబ్ అభివృద్ధికి 5 లక్షల రూపాయలు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని ఎంపీ అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకట్ రెడ్డి, పూర్వపు జిల్లా గవర్నర్ లు రాజేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జోన్ చైర్మన్ శ్రీదేవి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి రేణుక, మాజీ కార్పొరేటర్ మాధవి గారు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం గోడ పత్రిక ఆవిష్కరణ

**హనుమకొండ, ఏప్రిల్ 7:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిపాదిత నేపధ్యాలను దృష్టిలో ఉంచుకొని అవగాహన కార్యక్రమాలను అన్ని స్థాయిలో నిర్వహించుకోవాలని అధికారులను సూచించారు. పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ పక్షం -2025 ఏప్రిల్ 8 నుండి 22 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పద్మశాలి భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్





**హనుమకొండ, ఏప్రిల్ 7:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని చింతగట్టు క్యాంప్ సమీపంలో గల పద్మశాలి సంఘ భవానికి రూ. 1 కోటి రూపాయలు సాధారణ నిధులతో నిర్మించబోతున్న భవనానికి నగర మేయర్ గుండు సుధారాణి - ప్రభాకర్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. తొలుత పద్మశాలి సంఘం పెద్దలు, సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వరుణగంటి అరుణ కుమారి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజ్, నాయకులు గడ్డం కేశవమూర్తి, వేముల సదానందం, దేవరకొండ అనిల్, శ్రీరామ్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను



**ఖమ్మం, ఏప్రిల్ 7 :** మాలమహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను నియమితులయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీనును ఈ మేరకు నియమిస్తున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి. చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గం వెంకటేశ్వర్లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ నియామకపు ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపారు. గత కొన్నేళ్లుగా శ్రీను దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. సమస్యలపై పోరాడడంలో ముందుంటున్నారు. తనను మాలమహానాడు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన నాయకులు జి. చిన్నయ్య. వెంకటేశ్వర్లుకు శ్రీను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పెరిక సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ములుగు జిల్లా, ఏప్రిల్ 07:** వాజేడు మండల కేంద్రంలోని అయ్యవారిపేట గ్రామం నందు పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ములుగు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మన యొక్క సంఘం అన్ని రంగాలలో ముందుండాలని మరియు మన యొక్క సంఘాన్ని ముందుకు తీసుకుపోవడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు గ్రామ కమిటీ అధ్యక్షు లుగా దాసరి మల్లికార్జున మరియు కార్యదర్శిగా మంచాల సతీష్ ను ఎన్నుకోగా కమిటీ సభ్యులుగా పూజారి నరేష్ మంచాల వెంకన్న మంచాల సాంబశివరావు నేరెడ్ల నాగరాజు అబ్బు శీను గడ్డం నితిన్ కుమార్ మరియు ముఖ్య సలహాదారునిగా మంచాల నరసింహారావుని ఎన్నుకోవడం జరిగింది



## ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు హాజరైన కార్పొరేషన్ కమిషనర్...



**కరీంనగర్,ఏప్రిల్7:** కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ నీ దూషించిన కేసులో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ సోమవారం కమిషన్ ముందు హాజరయ్యారు. అట్రాసిటీ కేసులో అధికారులు ఎంతటి వారైనా ఎస్సీ ఎస్టీ కమిషన్ ముందు హాజరు కావాల్సిందే. ఈ మేరకు గతంలో చంద్రశేఖర్ ను గెట్ అవుట్ అంటూ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ దురుసుగా ప్రవర్తించగా చంద్రశేఖర్ ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించారు. కమిషన్ ఆదేశాల మేరకు ఇరువురు కమిషన్ ముందు హాజరయ్యారు. విచారణ చేపట్టి ఇరువురి వాదనలు విన్న కమిషన్ సయోధ్య కుదురుచ్చారు. దీంతో వివాదం సర్దుమనినట్లయింది.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గంగాధర, ఏప్రిల్ 7:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కర నలో కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలంలోని వెంకం పల్లి గ్రామంలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా హాజరైన చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుగు శ్రవణ్ కుమా ర్. వారితో పాటు బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకులను, బూత్ అధ్యక్షులు గోగుల రాజు, గ్రామ నాయకులు మల్లేశం, అనిల్, రమేష్, మహేష్, శ్రీనివాస్, గణేష్, రాజు, సాయి,వేణు, వంశీ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ



**రామడుగు, ఏప్రిల్ 07 :** రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో రామడుగు మండల డా. బి. అర్. అంబెడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ -2025 ఎన్నుకోవటం జరిగింది. కమిటీ చైర్మెన్ గా జెట్టీపల్లి అనీల్ కుమార్ ప్రధాన కార్యదర్శి కర్ణ శ్రీను వైస్ చైర్మన్ లు పళ్ళాటి చంద్రయ్య, సంటి జితెందర్, పర్లపల్లి మహేష్, మాదం రమేష్ కోశాధికారి జెట్టిపల్లి మురళి సంయుక్త కార్యదర్శి లు నూనె సత్యము,మాధం దీపక్, జవ్వాజి అజయ్ , జవ్వాజి కాంతయ్య, రామడుగు శేఖర్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎల్దసారి అంజయ్య, కలిగేటి సురేష్,కొత్తూరి వేణు గోపాల్, అరెపల్లి ఆంజనేయులు, మాచర్ల దివ్య గౌరవ అధ్యక్షు లుగా తడగొండ నర్సింగ్ బాబు ప్రధాన సలహాదారులుగా తడగొండ హోన్మంత్, కొత్తూరి రాజయ్య,మన్నే కిషన్ చందేర్, శనిగరపు రాజు కమిటీ సలహా దారులుగా కాడే శంకర్, కలిగెటి లక్ష్మణ్, లంక మల్లేష్, జేట్టిపెల్లి వీరయ్య, తడగొండ శంకర్‌ను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకే ఆశాలు, MD బర్కత్ అలీ తడగొండ విష్ణు , మాధము చెంద్రమోహన్ జవ్వాజి దేవేందర్ పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**రామడుగు,ఏప్రిల్ 07 :**రామడుగు మండలం కేంద్రంలో సోమవారం రోజున నూతన హనుమాన్ సేవ కమిటీనిఎన్నుకున్నారుకమిటీఅధ్యక్షులుగా చిలవరి కనకయ్య ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారుఉపాధ్యక్షులుగా కడారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రమేష్, క్యాషియర్గా జవ్వాజి అజయ్, కమిటీ మెంబర్స్ బొజ్జతిరుపతి, నీలం ప్రశాంత్, మాడిశెట్టి జయంత్, మండల లక్ష్మణ్, మూల వంశీ, పూరెల్ల రాహుల్, చిట్యాల కమలాకర్, చిట్యాల శివకుమార్, మాడిశెట్టి శ్రీసాయి, బసరవేణి కళ్యాణ్, కీర్తి కుమార్, బొమ్మర వేణి శ్రీనివాస్ ఈరెళ్ళ అంజయ్య, బసవేణి మధు, ఒంటెల ఆదిత్య రెడ్డి, మామిడి రాజకుమార్, లను ఎన్నుకున్నారు



## మేనేని రోహిత్ రావు టీం తరపున శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ భక్తులకు సేవా భావంగా మజ్జిగ పంపిణీ




**కరీంనగర్ రూరల్,ఏప్రిల్7:** శ్రీ రామ నవమి సందర్భంగా కొత్తపల్లి లోని స్థానిక శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం రామాలయం లో దివంగత నేత ఎమ్మెస్సార్ మనువడు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కనకరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జేరిపోతుల వాసు, కొత్తపల్లి బీసీ సెల్ అధ్యక్షులు మునిందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్ మరియు కొత్తపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న సమ్మె సన్నాహక సదస్సు జయప్రదం చేయండి

- స్థలం సుందర్యయ విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్
- TUCI పెద్దపెల్లి జిల్లా కమిటీ




**రామగుండం,ఏప్రిల్7:** కేంద్రంలో మోడీ మూడవసారి అధికారాన్ని చేపట్టిన అనంతరం మరింత దూకుడుగా కార్మిక ప్రయోజనాలకు భంగం, పారిశ్రామిక వేత్తలకు ఊతం ఇచ్చే నాలుగు లేబర్ కోడ్స్ను అమలుకు పూనుకుంటున్నాడు. దేశ గల 70% సంపద 5% గల పారిశ్రామికవేత్తల దగ్గర పోగుపడి ఉంది. కేవలం 30 శాతం సంపద 75% దీని వలన రైతు, కార్మికుల పరిస్థితులు మరింతగా క్షీణించాయి. చాలీచాలని జీతాలతో, పెరిగిపోతున్న ధరలతో జీవించడం కష్టంగా మారింది.అసంఘటిత కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కల్పించడానికి వచ్చిన చట్టాలు పి. ఎఫ్.. ,ఈఎస్ఐలు అమలుకు నోచుకోవడం లేదు. దేశంలో 40 కోట్ల మంది కార్మికులు వున్నారు. కాని ప్రావిడెంట్ ఫండ్ (పి.ఎఫ్.) కేవలం 7 కోట్ల మంది కార్మికులకు మాత్రమే అమలు జరగడం సిగ్గుచేటు. దేశం నుండి బ్రిటీస్ వారు వైదొలగి ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నా కార్మిక చట్టాలు కార్మికులందరికి చేరలేదు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ఉన్న చట్టాలను తొలగిస్తున్నారు. దేశంలో ఈ.పి.ఎఫ్. పెన్షన్ లబ్దిదారులు 80 లక్షలకు పైగా వున్నారు. సంవత్సరాల తరబడి పి.ఎఫ్. వాటా చెల్లించి 58 సం॥ల రిటైర్మెంట్ తర్వాత కనీస పెన్షన్ రూ. 1000 నుండి రూ. 2000 తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస ఈ.పి.ఎఫ్. పెన్షన్ రూ.9 వేలు వుండాలని,చేస్తూ జరిగే కార్మిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు ఇస్తున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు అమ్మివేసే చర్యలను నిరసిస్తూ, పేదలకిచ్చే సంక్షేమ పథకాలను ఎత్తివేసే కుట్రలను తిప్పికొట్టాలని, పారిశ్రామికవేత్తలకు కోట్లాది రూపాయల రాయితీలు, బ్యాంకులను లూటీ చేయడానికి అవకాశం కల్పించే మోడీ చర్యలను 2025 మే 20 నాడు జరిగే "దేశవ్యాపిత కార్మిక – ఉద్యోగ సార్వత్రిక సమ్మె"ను విజయవంతం చేయాలని 8 నాడు జరిగే "సమ్మె సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ సదస్సులో టీయుసీఐ కె.సూర్యం, ఎస్.ఎల్. పద్మ, ఏఐటీయుసీ బాలరాజు, సీఐటీయు పాలడుగు భాస్కర్, ఐఎన్టీయు ఎం. శ్రీనివాస్, హెచ్.ఎం.ఎస్. రెబ్బ రామారావ్, ఐఎన్టీయుసీ చంద్రశేఖర్, టీఎన్టీయుసీ ఎం.కె. బోస్, బీఅర్ఎస్ఎకెవీ రాంబాబు ఉద్యోగ కార్మిక నేతలు ప్రసంగిస్తారు.గూడూరు వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ల శంకర్ పెద్దపెల్లి జిల్లా నాయకులు.

## జీవి రామకృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోలాడి రామారావు, నాయకులు



**మానకొండూర్,ఏప్రిల్7:** కరీంనగర్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జీ వీ రామకృష్ణా రావు జన్మదినం సందర్భంగా మానకొండూర్ మండల కేంద్రంలోని జీవీ నివాస గృహంలో సోమవారం రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకుల తో కలిసి జీవి రామకృష్ణారావు కు పూల బొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్యుడు గా వివాద రహితుడిగా జిల్లా వ్యాప్తంగా పేరున్న జీ వీ సామాన్యులకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే రామకృష్ణా రావు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆశిస్తూ రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత పదవులను అలంకరించాలని జిల్లా వ్యాప్తంగా జీవి అభిమానులమైన మేము హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు పోలాడి రామారావు తెలిపారురామారావు తో పాటు పోల్సాని దేవేందర్ రావు, రెడ్డి సంపత్ రెడ్డి,జనగామ దేవేందర్ రావు, గంగుల రవి, గడ్డి రాజు, అకునూరి రమేష్, పోల్సాని రాం కిషన్ రావు మానకొండూర్ నియోజక వర్గ వ్యాప్తంగా నాయకులు జీవి అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని స్వీట్లు మిఠాయిలు పంచుకొని జీవి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.



## వడదెబ్బ తకాకుండా ప్రజలు అప్రమతంగా ఉండాలి: డాక్టర్ జ్యోతి





**ఖానాపూర్, ఏప్రిల్ 07:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ మరియు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతుంది.ప్రపంచ ప్రజలం దరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను హైలెట్ చేస్తుంది.మరియు అత్యవసర వైద్య సమస్యలను పరిష్కరించడానికి ప్రోత్సహిస్తుంది. అదేవిధంగా ఈ 2025 వ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క థీమ్ ఏమిటంటే ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు అనే ఇతివృత్తాన్ని ఎంచుకుందని తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి మాతా శిశు మరణలను తగ్గించడం, మహిళల దీర్ఘకాలిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని దేశాలను కోరుతూ ఈ ఏడాది పొడవునా ప్రచారం ప్రారంభిస్తుందని తెలిపారు. మనదేశంలో ఈ కార్యక్రమాలు ఆయుష్మాన్ భారత్ జాతి ఆరోగ్యం మిషన్ వంటి కార్యక్రమాల ద్వారా తల్లి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి డిజిటల్ ఆరోగ్య ప్రాధాన్యతను ఇప్పటికే విస్తరించాయి ఇంకా నాణ్యమైన సేవలు అందించడానికి కృషి జరుగుతుందని తెలిపారు. గర్భిణి స్త్రీల ను త్వరగా గుర్తించడం వారికి అందించాల్సిన సేవలు అందించడం ,రక్తహీనత లాంటిహైరిస్కు వారిని గుర్తించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత నార్మల్ డెలివరీసు చేయడం.నవజాత శిశువులకు అందించాల్సిన సేవలు అందించడం ప్రసవం తర్వాత కూడా తల్లికి సేవలు అందించడం జరుగుతుందని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వేసవిలో ఎండలు తీవ్రంగా ఉంటున్నందున మండల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తప్పనిసరిగా బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు వాడాలని నెత్తిపై టోపీ లేదా రుమాలు ధరించాలని వీలైనంత ఎక్కువ నీరు తాగాలని ఉప్పు కలిపిన మజ్జిగ, చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ వాటర్,లేదా ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని ఒకవేళ వడదెబ్బకు గురి అయినట్లయితే వారిని శీతల ప్రాంతానికి తరలించి చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం మొత్తం తుడవాలని శరీర ఉష్ణోగ్రతను 101 డిగ్రీల కంటే తక్కువ వచ్చే వరకు తుడవాలని అయినా కూడా వడదెబ్బ గురైన వ్యక్తి ఆరోగ్య పరిస్థితుల్లో మార్పు రానట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని కోరారు .అన్ని సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .ఆషాలను, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి ఎన్సిడినర్సింగ్ ఆఫీసర్ సబితఏఎన్ఎంలు కనకలక్ష్మి, పరోషిని మేరీ,భార్గవి,రమ్యహెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రాంప్రసాద్ రెడ్డి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, ఏప్రిల్ 7:** హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాలలో ఎంపిక చేసిన గ్రామాలలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2బీహెచ్ కే ఇళ్ల పురోగతి పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు..జిల్లా లో ని ఆయా మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి, బేస్మెంట్ దశకు ఎన్ని వచ్చాయి, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, తదితర వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుం బాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితా ను సమర్పిం చాలని అన్నారు. అదే విధంగా యూడిఐడి కార్డులు, చేయూత పెన్షన్లపై అధికారులతో చర్చించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.ం

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ....

**కరీంనగర్,ఏప్రిల్7:** కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ పరిధిలోని బొమ్మ వెంకన్న చౌరస్తా, నాకా చౌరస్తాలలో కీ.శే. గొట్టిముక్కుల అనసూయ సత్యనారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్లు గొట్టిముక్కల ఉమారాణి వెంకటరమణ , వంగలపవన్, దురిశెట్టి అనూప్, బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, తణుకు సాయి డివిజన్ ప్రముఖులు, బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకోవాలి

● రాంనగర్ నుండి ముకర్రంపుర వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర





**కరీంనగర్,ఏప్రిల్7:** జై బాపు,జైభీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రాంనగర్ టెలిఫోన్ క్వార్టర్స్ నుండి ప్రారంభమై 14,15,37,55,56,59,60 డివిజన్ల మీదుగా ముకర్రంపుర జ్యోతిబా పూలే గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈపాదయాత్రను ఉద్దేశించి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి సమాన హక్కులు కల్పించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందని దాన్ని కొన్ని పార్టీల మూర?పు పాలన వల్ల దాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డదని అన్నారు.అదే విధంగా వంద సంవత్సరాల క్రితం అంటే 1995 లో మహాత్మా గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఇది నేటి తరానికి తెలువాల్సిన అవసరం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ పాదయాత్ర అన్ని డివిజన్లు పూర్తి అయ్యేంతవరకు కొనసాగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఉరుమళ్ళ శ్రీనివాస్, ఎండి.తాజుద్దీన్,మల్లికార్జున రాజేందర్,పెద్దిగారి తిరుపతి కొట్టే ప్రభాకర్,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,తమ్మిడి ఎజ్రా,జ్యోతిరెడ్డి,కీర్తి కుమార్, మేరాజ్, రాజశేకేర్,జూపాక సుదర్శన్,మూల జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

● జమ్మికుంట బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన అభిశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ఆవుల వేంకటేశ్వర్లు..







**జమ్మికుంట,ఏప్రిల్7:** వికలాంగులకు, దివ్యాంగులకు, నిరుపేద విద్యార్థులకు, వితంతులకు ఆదుకోవడానికి, నిరుద్యోగులకు యువతకు అవకాశాల కల్పించడం కోసం వారికి అండగ ఉండడానికి గొప్ప లక్ష్యం తో అభిశ్రీ అభి శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండర్ చైర్మెన్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు సమీపం లో బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అభి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి సుమారు 4 వేల మంది వికలాంగులకు, దివ్యాంగులకు సేకరించి ఉచిత భోజనం, వసతి కల్పించి విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ నేర్పించి ఎదరికో ఉద్యోగ అవకాశాల కల్పించి సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగేలా తయారు చేశామన్నారు.అదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు అభి శ్రీ ఫౌండేషన్ చేస్తుందన్నారు.ఈ ప్రాంతంలోని టీం లీడర్స్ మరింత సేవ చేయాలని గొప్ప సంకల్పం తో జమ్మికుంట లో తమ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.అభి శ్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులను అందరినీ అభినందించారు.అనంతరం అర్హులైన టీం లీడర్స్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీమ్ లీడర్ పాషా, కో - ఆర్డినేటర్ బైరీ సత్యం, డీకొండ రాజేందర్, మిరియాల్కార్ బాలాజి, ప్రభు పాటు సుమారు 50 మంది టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**రామడుగు ఏప్రిల్ 07 :** రామడుగు మండలంలోని గోపాల్రావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి యూత్ రామడుగు మండల ఉపాధ్యక్షులు బుదారపు కార్తీక్ ఆధ్వర్యంలో గోపాల్ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య రంగ నిపుణులకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుదారపు కార్తీక్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వ్యాయామ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుద్ధత పాటించాలని డాక్టర్ల సూచనలేని అనవసరమైన మందులను ఎట్టి పరిస్థితుల్లో వాడ రాదని తమ ఆరోగ్యాల పట్ల ఎవరికి వారు శ్రద్ధ వహించాలని కోరారు... ఈ సందర్భంగా ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న వైద్య సిబ్బందిని సన్మానిస్తూ అభినందనలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారి వెంకట గ్రీష్మన్య వెంకటేశ్వర్లు కొలిపాక కమలాకర్ స్వామి పురాణం రమేష్ తిరుపతి నరేందర్ శ్రీధర్ కొమురయ్య శివశంకర్ నాగరాజు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బ్యాంకింగ్, ఫైనాన్స్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...



**కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 07:** కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు హైద రాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్సి ట్యూట్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రవి కుమార్ తెలిపారు. డిగ్రీ చదివి బీసీ-ఎ, బీ, డీకి చెందిన అభ్యర్థులు ఈనెల 8లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 0878-2268686 ఈ నంబర్లకు సంప్రదించాలన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కరీంనగర్లో త్వరలో 50వేల మందితో భారీ నిరసన సభ

● అఖిల భారత అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మనీ, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీనీ ఆహ్వానిస్తున్నాం ● మున్సిపల్ ఎన్నికల్లో బల్దియాపై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం ● గడచిన 6సంవత్సరాలలో 6కమిటీలకే పరిమితమైన పార్టీని నగరంలో 36కు విస్తరించాం ● మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలి ● ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్




**కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 7:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఏకపక్షంగా పార్లమెంట్లో సంఖ్యాబలం లేకున్నా, వివిధ తాయిలాలతో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చే పార్టీలతో జతకట్టి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదించి, దేశ ముస్లింల గుండెల్లో గుణపాలు దించారని, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కరీంనగర్ నగరంలో త్వరలో 50వేల మందితో అంబేద్కర్ స్టేడియం వేదికగా, వక్ఫ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రకటించారు. సోమవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో ఉమ్మడి జిల్లా ముస్లింలను ఏకంచేసి అంబేద్కర్ స్టేడియంలో వేలాది మందితో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నిరసన గలాన్ని వినిపించేందుకు సభను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత ముస్లిం పర్సనల్ లాబోర్డు అధ్యక్షుడు మౌలానా ఖాలిద్ సైఫుల్ల రహమానీ, ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని, ఎంఐఎం పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీని, మిగతా ప్రజాస్వామ్య వాదులను ఏకం చేసి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతునిచ్చిన మూడు ఎన్డీయే కూటమి నుంచి చాలామంది నాయకులు రాజీనామాలు చేసి, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినదిస్తున్నారని వివరించారు. తమకు దేశంలోని న్యాయస్థానాల మీద, రాజ్యాంగం మీద నమ్మకం ఉందని, సుప్రీంకోర్టులో ఎంఐఎం పార్టీ తరపున తమ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బల్దియాపై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. గడచిన ఆరు సంవత్సరాల కాలంలో తాను నగర ఎంఐఎం అధ్యక్షుడైనప్పటి నుంచి నేటి వరకు ఆరు కమిటీల నుంచి 36 కమిటీలకు పార్టీని విస్తరించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త నగరంలోని 36 డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎంఐఎం పార్టీ కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కంకన బద్ధులై కృషి చేస్తూ పార్టీ బలోపేతం కోసం విస్తరణ కోసం శ్రమించాలన్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ తరపున షీర్ ఖుర్మా పాయసాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు అబ్బాస్ సమీ, బర్కత్ అలీ, హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఖమరుద్దీన్, ఆతిన, ఇబ్రహీం, అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, షాకిర్ నహ్దీ, ఎంఐఎం వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అభిమానులు పాల్గొన్నారు.

# హెర్మోను గాస్పల్ మినిస్ట్రీస్ నూతన మందిర ప్రతిష్ఠ



**హనుమకొండ, ఏప్రిల్ 7:** వేలేరు మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో హెర్మోను గాస్పల్ మినిస్ట్రీస్ నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ జంగా రాఘవ రెడ్డి హాజరైన సందర్భంగా మినిస్ట్రీస్ చర్చి సోదరులు ఘన స్వాగతం పలికారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభువైన ఏసు క్రీస్తు లోక రక్షకుడని వారి యొక్క బోధనలు చాలా గొప్ప విషయం అన్నారు శాంతి సందేశం ద్వారా అందరికీ మంచి చేసే విధంగా కృషి చేయాలని ప్రార్థించాలని కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# వరంగల్ పశ్చిమ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ, ఏప్రిల్ 7:** హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు పూడికతీత పనులు, భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనుల పురోగతి, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, బిహెచ్కె పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులను వర్షాకాలం కంటే ముందే పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంలో ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ పూల్ పునరుద్ధరణ పనులు వారంలో ప్రారంభించి నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రజల సందర్శనార్థం కలెక్టర్ పాత భవనాన్ని పునర్వినియోగం కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం, 08 ఏప్రిల్ 2025



# యువత రాజకీయాల్లోకి రావాలి...

● **ఎప్పుడు ? ఎందుకు ? ఎలా ?**

ప్రస్తుత సమాజంలో, సమకాలీన రాజకీయాల్లో, రాజకీయేతర విషయాల్లో యువత పాత్ర, ప్రాధాన్యత, ప్రాముఖ్యం స్పష్టంగా వినిపిస్తూ ఉంది.అంతే కాకుండా రాజకీయ నాయకులు, మేధావులు, విద్యావంతులు,సామాజిక చైతన్యం కలిగిన ప్రముఖులు కూడా చాలా సందర్భాల్లో తెలియజేసే పదం యువత రాజకీయాల్లోకి రావాలి.నిజమే యువత రాజకీయాల్లోకి రావాలి కానీ, ఎందుకు రావాలి? ఎవరి కోసం రావాలి? ఎప్పుడు రావాలి? ఎలా రావాలి? అసలు ఆ అవసరం ఉందా అంటే... ఉంది అనే వారితో పాటు, లేదు అనేవారు కొంత మంది లేకపో లేదు. నాకెందుకులే.. ఎవరు ఎటుపోతే అనే ధోరణి.. రాబోయే రోజుల్లో మరల ఉద్యమాలు,నిరసనలకి దారి తీసే ప్రమాదం ఎంతైనా ఉంది.



### ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదు..

యువత రాజకీయాల్లోకి రావాలి అనే ఆలోచన వారిలో ఉంది. ఇది మనం గమనించాల్సిన విషయం. ఎందుకంటే 2026వ,సం.నికి భారత దేశం మొత్తం 40% యువతతో నిండి ఉంటుంది. ఇది ఒక రకంగా గర్వకారణం ఎందుకంటే ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదు. కేవలం మన భారతదేశంకి మాత్రమే కలిగిన అరుదైన ఘనత.ఈ యువ శక్తితో, మేధా శక్తితో మనము ప్రపంచాన్నే శాసించవచ్చు.ఎన్నో విలువైన అద్భుతాలను, ఆవిష్కరణలను సృష్టించవచ్చు. రాజకీయాల్లో కూడా బలమైన ప్రత్యామ్నాయం చూపించవచ్చు. ఇది నాణానికి ఒకవైపు, మరోవైపు ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితుల, భౌగోళిక ప్రభావం, వింత పోకడలు, ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా కొంత మేర యువత విదేశాల వైపు మొగ్గు చూపుతుంటే.. మరి కొంత యువత వ్యసనాలకు బానిసై వాళ్ళ యొక్క జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత జూదం, మద్యం, క్రికెట్ బెట్టింగులు, అలవాటుపడి వారి యొక్క భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు.

### దేశంలో అధికంగా వారసత్వ రాజకీయాలు..!

దేశాన్ని ప్రభావితం చేసే రాజకీయ పార్టీల విషయానికి వస్తే బహిరంగంగా చాలా సందర్భాల్లో రాజకీయ నాయకులు, విశ్లేషకులు, మేధావులు అందరూ కూడా యువత రాజకీయాల్లోకి రావాలి, మార్పుని తీసుకురావాలని చెప్తారు. కానీ అది అమలు పరిచే నాయకులు ఎంత మంది ఉన్నారనేది మనందరికీ తెలిసిన విషయమే. ఒకప్పుడు 70వ,80వ,90వ దశకాలలో చాలా రాజకీయ పార్టీలు ప్రాంతీయ,జాతీయ స్థాయిలో పుట్టుకొచ్చి సమాజంలో,దేశంలో పలు పెను మార్పులు సృష్టించాయి.ఆ దిశగా వారు సఫలీకృతులయ్యారు.కానీ, నేడు అటువంటి పోరాటపటిమ,స్ఫూర్తి తగ్గి కేవలం రాజకీయాలు అంటే వారసత్వ రాజకీయాలు అదే విధంగా తాత,తండ్రి కొడుకు, మనవడు,కూతురు, మనవరాలు,మేనల్లుడు, తమ్ముడు ఇలా కేవలం ఒక బంధు వర్గం మీదే ఆధారపడి రాజకీయాలను శాసిస్తున్నారు.ఒకప్పుడు రాజకీయ పార్టీల్లో ప్రతి వ్యక్తికి ఒక విదురుడు లాంటి తరువాతి స్థానం (సెకండ్ జనరేషన్) అనే విధంగా ఒకరు ఉండేవారు. ఈ ఇద్దరు వ్యక్తుల్లో ఒకతను పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పని చేస్తే మరొకరు ప్రజలలో నిత్యం ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ బలమైన నాయకత్వం కలిగిన నాయకుడిగా ఎదిగే క్రమంలో ముందుకు వెళ్లేవాడు.ఉదాహరణకి వాజ్ పేయి, ఆధ్వానీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, నేటి మోదీ, అమిత్షాల వరకు 2వ, స్థానంలో ఒక కీలక వ్యక్తి ఉన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించట్లేదు. తండ్రి తర్వాత కొడుకు లేకపోతే కూతురు లేకపోతే మనువడు/మనవరాలు అనే విధంగానే ఉంది.

### ఈ ప్రశ్నలకు బదులేవి?

ఇటీవల రాజకీయాలలో అడపా,దడప కొత్త వాళ్లకి, కొత్త యువతీ,యువకులకు అవకాశం కల్పిస్తున్నా అది ఎక్కువ మేర ప్రభావం చూపెట్టడం లేదు. ఉదాహరణకి ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో కొత్త పార్టీ తరఫున కొంత మంది వెలుగులోకి వచ్చారు. అలాగే గత కొద్ది కాలంగా ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా అక్కడక్కడ కొంత మంది యువకులు ఇటు పార్టీల ద్వారా, ఇండిపెండెంట్గా నిలబడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఇండిపెండెంట్లు గెలిచిన దాఖలాలు ఉన్నాయి.అయితే నేడు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంత మేర పంచాయతీ ఎన్నికలలో యువకులు ముందుకు వస్తున్నప్పటికీ ఆ ఎన్నికల్లో కూడా పార్టీల అభ్యర్థులే ప్రధాన భూమిక పోషించి కొత్తవారికి అవకాశం లేకుండా చేస్తున్నారు. మరి ఇంతలాగ వారసత్వ రాజకీయాలు,గ్రూపు రాజకీయాలు రాజ్యమేలుతున్న రోజుల్లో యువతని రాజకీయాల్లోకి రావాలని పిలిచే మేధావులు దీనికి ఏం సమాధానం చెబుతారు? వారికి అండగా ఎవరు నిలబడతారు? ఎవరు వారిని చైతన్యవంతం చేస్తారు? ఆర్థికంగా సపోర్ట్ చేసేవారు ఎవరు? మరి ఈ ప్రశ్నలకు బదులేవి?.ఇలా చేస్తే అభివృద్ధి చేయడానికి ఎంతో సమయం పట్టదు గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న బాపూజీ నినాదాన్ని గట్టిగా నమ్మి, గ్రామాల నుంచి ఈ నూతన వరవడికి శ్రీకారం చుట్టాలి. అంటే గ్రామాల్లో ఉన్నత విద్యావంతులైన యువకులకు గ్రామంలో పెద్దవాళ్లు, ఇతర రాజకీయ పార్టీ నాయకులు భూస్వాములు, ధనవంతులు అందరూ కలిసి గ్రామంలో ఒక ఉన్నత విద్యావంతున్ని పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి.అతనికి పాలనా పగ్గాలు అందించి సూచనలు, సలహాలు అందజేసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే విధంగా నిర్ణయం తీసుకోవాలి. గ్రామంలో చదువుకొని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఎంతో మంది విద్యావంతులను ఒక చోటికి చేర్చి గ్రామంలో ముఖ్య అవసరాలైన విద్య,తాగునీరు, వైద్యము,ఉపాధి తదితర అంశాలపై దృష్టి సారించి గ్రామ అభివృద్ధికి తోడ్పడితే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అతి కొద్ది కాలంలోనే ఎన్నో ఆదర్శవంతమైన గ్రామాలు రూపుదిద్దుకుంటాయి. గ్రామాల నుండి మండలాలు, మండలాల నుంచి జిల్లాలు, జిల్లాల నుంచి రాష్ట్రాలు అభివృద్ధి చెందటానికి ఎంతో సమయం పట్టదు.

### యువతకి సామాజిక స్పృహ ఉండాలి

ఒక అభ్యర్థి యొక్క సామర్థ్యాలు వెలికి తీయాలంటే అతనికి అధికారము,అవకాశం ఇచ్చి చూడాలని అమెరికా మాజీ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ చెప్పిన సూత్రాన్ని అనునయం చేసుకుంటూ.. అభివృద్ధి చేసే దమ్మున్న యువకులను ఎన్నుకునే విధానంలో కూడా ప్రస్తుతం ఉన్న యువకులకి సామాజిక స్పృహ ఎంతవరకు ఉందనేది తెలుసుకోవాలి.

## వరంగల్ మహాసభను విజయవంతం చెయ్యండి: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్ నగర్ఏప్రిల్ 7:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం ఈ నెల 27న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయడానికి సిర్పూర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరవ్వాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు ప్రతి మండలం నుండి మండలాధ్యక్షులు బాధ్యత వహించాలని సూచించారు ప్రతి గ్రామం నుండి పార్టీ జెండా ఎగురవేసి బయలుదేరాలనిఅందుకు కావలసిన ఏర్పాట్ల ను ముందే చూసుకోవాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన గొప్ప పనులుకేసీఆర్ ఉద్యమ ప్రస్థానంసాధించిన విజయాలను ఊరూరా తెలిసేలా చూడాలన్నారు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అబద్దపు హామీల గూర్చి అర్థమయ్యేలా వివరించాలని పేర్కొన్నారు. నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాం రావుమండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రవీంద్రఖని రైల్వే స్టేషన్‌కు హాల్టింగ్ కోరుతూ భాజపా వినతి పత్రం..

**రామకృష్ణాపూర్ :ఏప్రిల్ 7:**రవీంద్రఖని రైల్వే స్టేషన్‌లో రైళ్ల హాల్టింగ్ కల్పించాలని కోరుతూ భాజపా నాయకులు సోమవారం రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు. బల్లార్ష–కాజీపేట్ మార్గంలో నడిచే ట్రైన్‌లు, అలాగే అండమాన్–చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లను రవీంద్రఖని స్టేషన్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, బల్లార్ష జంక్షన్–కాగజ్‌నగర్–తిరుపతి నూతనంగా నడిపే రైలుకు రవీంద్రఖని స్టేషన్‌లో హాల్టింగ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. భాజపా నాయకులు రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



# కేసీఆర్ స్క్రిప్ట్ రాసి పంపుతే బండి చదువుతున్నట్టు ఉంది

● **బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో కానీ మా నాయకులను అంటే ఊరుకోం** ● **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్తశుద్ధి బిసి రిజర్వేషన్‌తో స్పష్టమయ్యింది** ● **బండి సంజయ్ కుమార్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంతో అనుమతి ఇప్పించాలి** ● **నీకు మంత్రి పదవి కేంద్ర పార్టీ నిర్ణయం వల్ల రాలేదా**

● **సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్..**

**కరీంనగర్,ఏప్రిల్ 7:** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు.బండి వాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.జాతీయ పార్టీ అయిన బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్ వొద్దీన్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, చర్ల పద్మ,జీడీ రమేష్,సాయిరాం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మాసుం ఖాన్,బషీర్, భారీ,వాసు,శ్రీధర్ రెడ్డి,కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్చి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి..

● **తక్షణ చర్యల కింద రోడ్డుకు అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను వెంటనే తొలగించి,మట్టి రోడ్డునైనా వేయండి..**

● **ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర....**

**కరీంనగర్,ఏప్రిల్ 7:** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం, పట్టణ ప్రారంభ ప్రాంత కాలనీ (8వ డివిజన్ అల్గునూరు శ్రీ వెంకటేశ్వర కాలనీ, కరీంనగర్–హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం ), అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని, 40 సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని, ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు. తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి ప్రధాన రహదారి వెంటే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్, భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు,శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు. కానీ కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి,రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు . ముఖ్యమైన ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రధానంగా తమ కాలనీ తో పాటు అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలకు ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి రహదారి అభివృద్ధి పై దృష్టి సారించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగిoచి, మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.





# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతి చోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందం టూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన



అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటులో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ



**● ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి**

**● పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్7:** ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జివిస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

**● పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం**

**● వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే ...**



**న్యూఢిల్లీ,ఏప్రిల్7:** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి



మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతీక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 08 ఏప్రిల్ 2025



# ఇషాంత్ శర్మకు భారీ జరిమానా!



గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్?కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్?ను కేటాయించింది. ఆదివారం సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. "ఇషాంత్ శర్మ ఐపీఎల్?లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు" అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్?ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్ఆర్ హైచ్? నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గిల్ (61లిబీ 43 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధశతకంతో అదరగొట్టాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన వాషింగ్టన్ సుందర్ (49బీ 29 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. రూథర్ ఫోర్డ్ (35లిబీ 16 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. హైదరాబాద్ బౌలర్లలో షమీ 2, కమిన్స్ ఒక వికెట్ పడగొట్టారు.

# థర్డ్ అంపైర్ పై నెటిజన్ల ఫైర్..

న్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఒక క్యాచ్ పై కాంట్రోవర్సీ నెలకొంది. గుజరాత్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ ఇచ్చిన క్యాచ్ ను అనికేత్ వర్మ అందుకోవడంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. వాషింగ్టన్ ఔట్ కాదని, బంతి నేలను తాకిందని నెటిజన్లు ఆక్షేపిస్తున్నారు. థర్డ్ అంపైర్ ఓవర్ స్మార్ట్ కారణంగా వాషీ.. మెయిడిన్ ఐపీఎల్ ఫిఫ్టీ చేసే అవకాశం కోల్పోయాడని సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో సన్ రైజర్స్ పై 7 వికెట్లతో గుజరాత్ ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 152 పరుగులు చేసింది. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (34 బంతుల్లో 31, 3 ఫోర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/17) ఐపీఎల్ కెరీర్ బెస్ట్ ఫిగర్స్ తో సత్తా చాటాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ 16.4 ఓవర్లలో 3 వికెట్లకు 153 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (43 బంతుల్లో 61 నాటౌట్, 9 ఫోర్లు)తో ఆకట్టుకున్నాడు. కీలకదశలో ఆకట్టుకునే ఇన్నింగ్స్ ను ఆడాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (2/28)తో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో 14వ ఓవర్లో కాంట్రవర్సీ క్యాచ్ ను అనికతే అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో నాలుగో నెంబర్లో బ్యాటింగ్ కు దిగిన వాషింగ్టన్ అద్భుతంగా ఆడాడు. పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన ఈ పిచ్ పై ధనాధన్ ఆటతీరుతో వాషి రెచ్చిపోయాడు. తను ఆడిన ఇన్నింగ్స్ తోనే టైటాన్స్ విజయం సాధించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గిల్ హాఫ్ సెంచరీ బాదినా, గెలుపుకు బాట వేసిన క్రెడిట్ మాత్రం వాషికే దక్కుతుంది. ఇక మ్యాచ్ 14వ ఓవర్ వేసిన షమీ.. బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బంతిని వేయగా, వాషి దాన్ని స్వీపర్ కవర్ వైపు ఆడాడు. అక్కడే పొంచి ఉన్న అనికేత్ ముందుకు అద్భుతంగా డైవ్ చేస్తూ క్యాచ్ అందుకున్నాడు. అయితే దీనిపై అనుమానంతో అంపైర్లు థర్డ్ అంపైర్ ను సంప్రదించారు. పలుమార్లు రీప్లేలు చూసిన అంపైర్.. బంతి నేలను తాకలేదని, క్యాచ్ అందుకునేటప్పుడు బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని తీర్మాణించి క్యాచౌట్ గా ప్రకటించాడు. సరైన ఎవిడెన్స్ లేకుండానే వాషిని థర్డ్ అంపైర్ నితీన్ మీనన్ ఔట్ గా ప్రకటించాడని నెటిజన్లు ఫైరవుతున్నారు. టీవీల్లో రీప్లేలో బంతి నేలకు తాకినట్లు కొన్నియాంగిళ్లలో కనిపించిందని, బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్ ను నాటౌట్ గా ప్రకటిస్తే బాగుండేదని చురకలు అంటించారు. థర్డ్ అంపైర్ అసమర్థత కారణంగా వాషి. ఐపీఎల్లో తన తొలి ఫిఫ్టీని చేసుకునే అవకాశాన్ని కోల్పోయాడని దుయ్యబట్టారు. తాజా ఫలితంలో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో గుజరాత్ రెండో స్థానంలో నిలవగా, సన్ రైజర్స్ పదో స్తానానికి మరింత లోతుగా దిగజారింది.

# సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025 ట్రోఫీ చేజారినట్టే!




ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్‌పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం ఛేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేకపోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలిసారి కావొచ్చు. ఈసారి టాపార్డర్లు చేతులెత్తేయకుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22ి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా చేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్ధ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపో యాయి. ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపో తుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.

# 2023లోనే ధోనీ రిటైర్ అవ్వాల్సింది

## • మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి పెద్ద చర్చే జరుగుతోంది. మిస్టర్ కూల్?కు ఇదే ఆఖరి ఐపీఎల్ ఎడిషన్ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో ధోనీ క్రికెట్? రిటైర్మెంట్ అంశంపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 2023లో చెన్నై ఐపీఎల్ టైటిల్ గెలిచినప్పుడే ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ధోనీ వేగంగా పరుగులు చేయడంలో విఫలమవుతున్నాడు. ఈ నేపథ్యంలో మనోజ్ వ్యాఖ్యలు చేశాడు. 'నేను కొంచెం కఠినంగా మాట్లాడితే క్షమించండి.చెన్నై 2023 ఐపీఎల్ టైటిల్ నెగ్గినప్పుడే రిటైర్ అయ్యి ఉండాల్సింది. క్రికెట్?కు వీడ్కోలు చెప్పడానికి అదే మంచి సమయం. ఎన్నో ఏళ్లుగా ధోనీపై అభిమానులు పెంచుకున్న నమ్మకం, గౌరవం కూడా తగ్గిపోయాయి. చెన్నై అభిమానులు ఎలా స్పందిస్తున్నారో చూడండి. రోడ్లపైకి వచ్చి ధోనీ గురించి ఇంటర్వ్యూలు ఇస్తున్నారు' అని తివారీ వ్యాఖ్యానించాడు.అయితే శనివారం దిల్లీతో జరిగిన మ్యాచ్?కు ఎన్నడూ లేని విధంగా ధోనీ తల్లిదండ్రులు సైతం హాజరయ్యారు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ధోనీ తన రిటైర్మెంట్ వార్తలను ఖండించాడు. సీజన్ పూర్తయ్యేవరకు ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని పేర్కొన్నాడు.'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై నాలుగింట్లో మూడు మ్యాచ్?ల్లో ఓడింది. తదుపరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఏప్రిల్ 8న చండీగఢ్ వేదికగా జరగనుంది.



# ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా హ్యారి బ్రూక్



ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ కు వన్డేలు, టీ20ల్లో సారథ్య బాధ్యతలను ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు అప్పగిస్తూ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లాండ్ పేలవ ప్రదర్శన చేసింది. ఈ క్రమంలో నైతిక బాధ్యత వహిస్తూ జోస్ బట్లర్ కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ నేపథ్యంలో హ్యారీ బ్రూక్‌ను వైట్ బాల్(పరిమిత ఓవర్ల క్రికెట్) కెప్టెన్‌గా నియమించారు. హ్యారీ బ్రూక్ 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన నాటి నుంచే ఇంగ్లండ్ భవిష్యత్ కెప్టెన్ గా ముందుకు సాగాడు. హ్యారీ బ్రూక్ ఇప్పటికే వన్డేలు, టీ20ల్లో వైస్ కెప్టెన్ గా వ్యవహరించాడు. 2024లోనే జోస్ బట్లర్ వారసుడిగా హ్యారీ బ్రూక్ ఎంపికయ్యాడు. హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్ తరపున అన్ని ఫార్మాట్లలో ఆడుతున్నాడని తెలిసిందే.2024లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డేలకు జోస్ బట్లర్ లేనప్పుడు జట్టుకు నాయకత్వం వహించాడు.కెప్టెన్ అయిన తర్వాత హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. ఇంగ్లాండ్ వైట్ బాల్ జట్టుకు కెప్టెన్ కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. చిన్నప్పుడు బర్లీ వార్ఫెడేల్‌లో క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి యార్క్ షైర్ కు ప్రాతినిధ్యం వహించాలని, ఇంగ్లాండ్ తరపున ఆడాలని, ఒకరోజు జట్టుకు కెప్టెన్ గా ఉండాలని కలలు కన్నానని.. ఇప్పుడు ఆ అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నాడు. అడుగడుగున తనకు మద్దతు ఇచ్చిన కుటుంబానికి, కోచ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నాడు. వారు తనపై ఉంచిన నమ్మకం చాలా తేడాను తెచ్చిపెట్టిందన్నారు. వారు లేకుండా తాను ఈ స్థితిలో ఉండేవాడిని కాదన్నాడు. ఇంగ్లాండ్ జట్టును ముందుకు తీసుకెళ్లడానికి.. సిరీస్‌లు, ప్రపంచ కప్ లు , కీలక టోర్నమెంట్లు గెలుచుకునే దిశగా కృషి చేస్తానని అన్నాడు.26 ఏళ్ల హ్యారీ బ్రూక్ తన కెరీర్లో ఇప్పటివరకు ఇంగ్లాండ్ తరపున 24 టెస్టులు, 26 వన్డేలు, 44 టీ20 మ్యాచ్ లు ఆడాడు. టెస్టులలో బ్రూక్ 58.5 సగటుతో బ్యాటింగ్ చేస్తూ 2281 పరుగులు చేశాడు. అతను టెస్టుల్లో 8 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో బ్రూక్ ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీల సాయంతో 816 పరుగులు చేశాడు. టీ20ల్లో హ్యారీ బ్రూక్ 798 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ సెంచరీలు ఉన్నాయి.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇంగ్లాండ్ కొత్త కెప్టెన్ హ్యారీ బ్రూక్ పై రెండేళ్ల నిషేధం విధించింది. ఐపీఎల్ 2025 మెగావేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.6.25 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ.. ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ తన పేరును పోటీ నుంచి ఉపసంహరించుకున్న తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఒక ఆటగాడిని వేలంలో కొనుగోలు చేసి ఆపై ఎటువంటి గాయం లేకుండా వైదొలగాలని నిర్ణయించుకుంటే అతనపై రెండేళ్ల నిషేధం విధించబడుతుంది.



# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌కు ముందు 13 వేల పరుగుల క్లబ్‌లో చేరేందుకు విరాట్ కోహ్లీ 17 పరుగుల దూరంలో నిలిచాడు. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్‌లో చివరి రెండు బంతులను కోహ్లీ బౌండరీలు బాది 13వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న ఐదో బ్యాటర్‌గా నిలిచాడు. అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ సాధించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు క్రిస్ గేల్ 381 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. విరాట్ కోహ్లీ 386వ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డ్ అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితా లో క్రిస్ గేల్(14562) అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. అలెక్స్ హేల్స్ (13610), షోయబ్ మాలిక్ (13557), కీరన్ పోలార్డ్(13537), విరాట్ కోహ్లీ కంటే ముందున్నారు.

మంగళవారం,
08 ఏప్రిల్ 2025

తెలుగు-వెలుగు



# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు



బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.

# ఏజ్ గ్యాప్ పై కౌంటరిచ్చిన మాళవిక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.

# ధనుష్‌పై శివకార్తికేయ పైచేయి

కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలిడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్‌కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది. ఇక విక్రమ్, శింబు, సూర్య, కార్తీ వంటి వాళ్ళు కూడా జయాపజయాలతో కుస్తీలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శివ కార్తికేయన్ మూవీ 'అమరన్' దీపావళి కానుకగా వచ్చి ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్‌ను వసులూ చేసింది. ఈ మూవీతో అతను ఓవర్ నైట్ బిగ్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సుధా కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి' మూవీ చేస్తున్నాడు. ఈ సినిమాకు అతను ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. చిత్రం ఏమంటే... హాలీవుడ్ సినిమాల్లో సైతం నటించిన ధనుష్ కూడా ఇంత రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం లేదట. ధనుష్ మొన్నటి వరకూ పది కోట్ల రూపాయలను మాత్రమే తీసుకునే వాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. హీరోగా, డైరెక్టర్‌గా ధనుష్‌కు మిశ్రమ స్పందనే లభిస్తోంది. అతని తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంతకోపమా' తెలుగులోనే కాదు తమిళంలోనూ ఆడలేదు. ధనుష్ హీరోగా నటించిన 'సార్' సినిమా మంచి విజయాన్ని సాధించింది. గత యేడాది ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్, రాయన్' చిత్రాలు విడుదలయ్యాయి. వాటికి మిశ్రమ స్పందనే లభించింది. దాంతో త్వరలో రాబోతున్న 'కుబేర' మీద ధనుష్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అలానే స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాలో ధనుష్ హీరోగానూ నటించాడు. అది అక్టోబర్ లో వస్తోంది. మరి ఈ రెండు సినిమాలు హిట్ అయ్యి ధనుష్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. సో... ఓవర్ ఆల్ గా చూసుకుంటే... ధనుష్ కంటే కూడా ఇవాళ విజయాలలోనూ, పారితోషికంలోనూ శివ కార్తికేయన్ దే పైచేయిగా ఉంది.



# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు



టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.

# నెక్ట్స్ సినిమా కోసం శంకర్ పక్కా ప్లాన్

ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు.. కొన్నిసార్లు అది మన మాట వింటుంది.. అప్పుడేం చేసినా చెల్లుతుంది. టైమ్ బాలేనపుడు అది చెప్పినట్లు మనం చేయాల్సి వస్తుంది. ఇన్నాళ్లూ శంకర్ మొదటిది చేసారు. ఇక ఇప్పుడు రెండోది చేయాల్సి వచ్చేలా ఉంది. ఈ మధ్య ఈయనకు టైమ్ పెద్దగా కలిసిరావట్లేదనేది కాదనలేని చేదు నిజం. సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కంటెంట్ ఎలా ఉన్నా.. బడ్జెట్ విషయంలో మాత్రం విమర్శలు ఎదుర్కొన్నారు శంకర్. డబ్బు నీళ్లలా ఖర్చు చేసారు.. షూట్ చేసింది సినిమాలో చూపించలేదనే విమర్శలొచ్చాయి. పైగా గేమ్ ఛేంజర్ ఫుటేజ్ 5 గంటలు అంటూ ప్రమోషన్స్ సమయంలో దర్శకుడు శంకర్ చేసిన కామెంట్స్ ఆయన్ని మరింత బ్యాడ్ చేసాయి. ఓ ప్లానింగ్ అంటూ లేకుండా 5 గంటల ఫుటేజ్ తీస్తే.. నిర్మాతకు ఎంత నష్టం అనేది ఐడియా లేదా అంటూ శంకర్‌పై సెటైర్లు పేలుతున్నాయిప్పుడు. ఈ సమయంలో ఈయన నెక్ట్స్ సినిమాల విషయంలో ఆసక్తి మొదలైంది. ఇన్ని రోజులంటే శంకర్ చెప్పినంత బడ్జెట్ ఇచ్చారు నిర్మాతలు.. ఇకపై కూడా ఈయనపై నమ్మకంతో అంతే ఇస్తారా అనేది ఆసక్తికరమే. గత పదేళ్లలో శంకర్ ట్రాక్ రికార్డ్ ఏమంత గొప్పగా లేదు. ఇండియన్ 3 కూడా వచ్చేవరకు అనుమానమే. ఇలాంటి టైమ్‌లో వీరయుగ నాయగన్ వేల్పరి ప్రాజెక్ట్ ప్రకటించారు శంకర్. ఆయన ఊహకు తగ్గట్లు వేల్పరి తీయాలంటే 1000 కోట్లు కావాలి. మరి అంత బడ్జెట్.. ఇప్పుడు శంకర్‌ను నమ్మి పెడతారా..? చూడాలిక.. ఏం జరగబోతుందో..?

# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్





## మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు

గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656